క్లుప్తంగా

అమ్మవారికి అవనిగడ్డ ఎమ్మెల్యే పూజలు



జగ్గయ్యపేట: రంగుల మహోత్సవంలో భాగంగా పట్టణంలోని రంగుల మండపంలో ఉన్న పెనుగంచిప్రోలు గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారిని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ గురువారం దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు ఆయనకు స్వాగతం పలికి పూజలు చేయించారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల బాబ్జి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



జగ్గయ్యపేట: మండలంలోని మల్కాపురం, గండ్రాయి, రామచంద్రునిపేట, అనుమంచిపల్లి, షేర్‌మహ్మద్‌పేట, అన్నవరం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వెంకటేశ్వరరావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా పోలింగ్ కేంద్రాల్లో తగిన వసతులు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. సమాచారం తెలిసేలా పోలింగ్ కేంద్రాల నంబర్లతో కూడిన బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తహసీల్దార్ శేషగిరిరావు, ఆర్ఐ ఆనంద్, వీఆర్వోలు పాల్గొన్నారు.

ఘనంగా నగరోత్సవం

నందిగామ: పట్టణంలో లక్ష్మీతిరుపతమ్మ సమేత గోపయ్య స్వామివార్ల నగరోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక వాహనంపై తిరుపతమ్మ, గోపయ్య స్వామివార్ల విగ్రహాలతోపాటు పలు దేవతామూర్తుల విగ్రహాలను ఉంచి పట్టణంలోని అన్ని ప్రధాన వీధులలో ఊరేగింపు నిర్వహించారు. మేళతాళాల నడుమ సందడిగా కొనసాగిన కార్యక్రమంలో గోపయ్య స్వాములు పాల్గొన్నారు.

దైవసేవకులు ఐక్యంగా ఉండాలి

తాటిగుమ్మి(వీరులపాడు): దైవసేవకులు ఐక్యంగా ఉండాలని పాస్టర్లు ఏసుదాను, భాగ్యారావు సూచించారు. మండలంలోని తాటిగుమ్మిలో పాస్టర్ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం దైవసేవకుల సమావేశం నిర్వహించారు. దైవ సేవకులు బీఎస్ పాల్, సంసోన్, స్వామిదాసు, ఆశీర్వాదం, అబ్రహం, ఇమ్మానియేలు పాల్గొన్నారు.

పాడిరైతుల అభివృద్ధికి సీఎం జగనన్న కృషి



చెవిటికల్లులో నాయకులతో కలసి పాలసేకరణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నందిగామ ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



పెండ్యాలవాసులకు సంక్షేమ పథకాల క్యాలెండర్‌ను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రావు

ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు

చెవిటికల్లు(కంచికచర్ల) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాడిపరిశ్రమ అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహనరావు అన్నారు. మండలంలోని చెవిటికల్లులో ఎంపీ ల్యాడ్స్ రూ.3.75లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన పాల సేకరణ కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ ప్రభుత్వం సహకార పాలడెయిరీలను అమూల్ సంస్థతో భాగస్వామ్యం చేసి పాడిరైతులకు గిట్టుబాటు ధర వచ్చేలా కృషిచేసిందన్నారు. పాడిరైతులు ఆర్థికంగా నిలద్రొక్కుకునేందుకు తద్వారా వెసులుబాటు కలిగిందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో పాడి పరిశ్రమను ప్రోత్సహించకపోవడంతో పాడి రైతులు తీవ్రంగా నష్టపోయారని గుర్తుచేశారు. జగనన్న పాలవెల్లువ కార్యక్రమం ద్వారా మహిళా పాడి రైతులకు జీవనోపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. పాడి గేదెలు, పశువులు అనారోగ్యానికి గురైతే సంచార వైద్యశాలల ద్వారా ఉచితంగా వైద్యసేవలు అందిస్తున్నట్లు చెప్పారు. గేదెల కొనుగోలు కోసం జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తున్నామని, అదేవిధంగా రాయితీపై పశువుల దాణాను సైతం అందిస్తూ పశుపోషకులకు సీఎం జగనన్న ప్రభుత్వం అండగా నిలబడుతోందని వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ షేక్ మలక్‌బషీర్, వైస్ ఎంపీపీ వెలగలేటి మాధవి, సర్పంచి బుడ్డి విజయలక్ష్మి, సొసైటీ అధ్యక్షుడు మంగిశెట్టి పుల్లారావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు బుడ్డి సత్యనారాయణ, మోహనరావు, వెలగలేటి వాసు, సత్యం, నాగుల్‌మీరా, పాడి రైతులు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న సీఎం జగనన్న..

కంచికచర్ల : అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తూ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు కొనియాడారు. మండలంలోని పెండ్యాల గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని గురువారం ఆయన నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి గ్రామస్తులను ఆప్యాయంగా పలకరించారు. వారి యోగక్షేమాలు అడిగితెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల క్యాలెండర్‌ను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం జగన్‌ను ప్రజలంతా మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఎంపీటీసీ సభ్యుడు షేక్ బడేహాజరత్, మాజీ సర్పంచి షేక్ ఖాజాపాషా, నాయకులు షేక్ పీర్‌సామియా, షేక్ నిస్సార్‌పాషా, షేక్ సిద్దిక్‌పాషా, నాగేశ్వరరావు, ఆదినారాయణ, చాన్‌బహదూర్, కార్యదర్శి సుబ్రహ్మణ్యం, వీఆర్వోలు బ్రహ్మం, కాంతారావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహాల ప్రతిష్ట

చందర్లపాడు(నందిగామ టౌన్): మండలంలోని కాసరబాద గ్రామం గురువారం శ్రీరామ నామస్మరణతో మార్మోగింది. గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో సీతా సమేత కోదండ రామచంద్ర స్వామి, లక్ష్మణ, ఆంజనేయస్వామి వారి విగ్రహ ప్రతిష్టా కార్యక్రమాన్ని వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, హోమాది క్రతువులు నిర్వహించిన అనంతరం గ్రామంలో భారీ అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.

పూజలు చేసిన ఎమ్మెల్యే జగన్‌మోహనరావు..

కోదండ రామచంద్రస్వామి వారి విగ్రహ ప్రతిష్టా కార్యక్రమంలో నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా యాగశాలలో నిర్వహించిన హోమాది పూజల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ భక్తుల సహకారంతో ఆలయాన్ని నిర్మించడం అభినందనీయమన్నారు. అనంతరం ఆలయ నిర్మాణానికి రూ.50వేల ఆర్థిక సహకారాన్ని అందించిన ఎమ్మెల్యే జగన్‌మోహనరావును ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు వైఎస్ఎన్ ప్రసాద్, పొరుపల్లి హరిబాబు, గుడేటి శ్రీను, నాయకులు, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



స్వామివారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

ఘనంగా శ్రీసంత్ సేవాలాల్ జయంతి



జగ్గయ్యపేట అర్బన్: సుగాలీల ఆరాధ్యదైవం శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలను స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో స్థానిక గోర్‌భాయ్ సేవసంఘ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. సంఘ్ అధ్యక్ష, కార్యదర్శులు లాహోరి బద్దూనాయక్, లావుడియా చిట్టిబాబు, సంఘ్ సభ్యుల సమక్షంలో శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ భోగ్ బండార కార్యక్రమం జరిగింది. కమ్యూనిటీ హాలు నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని ఎమ్మెల్యే ఉదయభానుకు విజ్ఞప్తి చేస్తున్నట్లు బద్దూనాయక్, చిట్టిబాబు పేర్కొన్నారు.

క్రిస్టియన్ కౌన్సిల్ సమావేశం

నందిగామ: పట్టణంలోని సిద్ధార్థనగర్ క్రీస్తుమందిరంలో గురువారం నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ మండల సమావేశాన్ని నిర్వహించారు. కౌన్సిల్ ప్రతినిధులు జార్జిముల్లర్, హనోక్, మధుబాబు, ప్రసాద్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వసతి గృహం తనిఖీ

జుజ్జూరు(వీరులపాడు): వసతి గృహాల్లోని విద్యార్థులకు సజావుగా వసతులు కల్పించాలని తహసీల్దార్ రాజకిషోర్ సూచించారు. మండలంలోని జుజ్జూరులోని సాంఘీక సంక్షేమ వసతి గృహాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ వసతి గృహాల్లోని విద్యార్థులకు ప్రభుత్వ మెను ప్రకారం భోజనమందించాలని వార్డెన్‌కు సూచించారు. ముఖ్యంగా విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. విద్యార్థుల నుంచి ఫిర్యాదులు అందితే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఆంజనేయులు పాల్గొన్నారు.

అభివృద్ధిని అడ్డుకోవడం తగదు

విప్ ఉదయభాను



ముస్లింల దీక్షలకు సంఘీభావం తెలియజేస్తున్న విప్ ఉదయభాను

జగ్గయ్యపేట అర్బన్: ప్రజల సంక్షేమం, అభివృద్ధిని కోరుకునేవారెవ్వరూ అభివృద్ధి పనులను అడ్డుకోరని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. ప్రజలైనా, నాయకులైనా అభివృద్ధిని అడ్డుకోవడమంటే తమను తాము నష్టపరచుకోవడమేనని హితవు పలికారు. కోర్టులో కేసులు వేసి షాదీఖానా పనులను అడ్డుకోవడాన్ని నిరసిస్తూ పేటలో ముస్లింసోదరులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు గురువారంతో ఆరోరోజుకు చేరాయి. దీక్షా శిబిరాన్ని విప్ ఉదయభాను సందర్శించి వారికి తన సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ షాదీఖానా నిర్మాణం ఆగిపోవడంతో ముస్లింలంతా నష్టపోతున్నారన్నారు. ప్రజాసంక్షేమాన్ని విస్మరించేవారే అభివృద్ధి పనులను అడ్డుకుంటారని, ఇటువంటి వ్యక్తుల చర్యలను ప్రజలు కూడా గమనించి వారికి తగిన బుద్ధిచెప్పాలని కోరారు. మైనార్టీ నాయకుడు లాల్‌అహ్మద్, ముస్లింలు పాల్గొన్నారు. ముస్లింలకు సంఘీభావం తెలిపినవారిలో మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్లు రంగాపురం రాఘవేంద్ర, తుమ్మల ప్రభాకర్ ఉన్నారు.

తిరుగు ప్రయాణానికి సిద్ధమవుతున్న పల్లకీలు



రజకులు సిద్ధం చేస్తున్న పల్లకీలు

పెనుగంచిప్రోలు: రంగుల మహోత్సవం ముగించుకొని శ్రీగోపయ్య సమేత శ్రీతిరుపతమ్మ అమ్మవారుతో పాటు సహ దేవతల విగ్రహాలను ఫిబ్రవరి 18 న తిరుగు ప్రయాణంలో తీసుకువచ్చేందుకు రజకులు పల్లకీలు సిద్ధం చేస్తున్నారు. అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం రంగుల మహోత్సవంలో భాగంగా జగ్గయ్యపేటకు విగ్రహాలు వెళ్లేటప్పుడు రజకులు విగ్రహాలను నెత్తిపై పెట్టుకొని గ్రామంలో ఊరేగింపుగా పెనుగంచిప్రోలు రంగుల మండపం వద్దకు చేర్చుతారు. అక్కడి నుంచి ఎడ్లబండ్లపై జగ్గయ్యపేటకు విగ్రహాలు చేర్చుతారు. తిరుగు ప్రయాణంలో జగ్గయ్యపేట నుంచి విగ్రహాలను తీసుకు వచ్చేటప్పుడు పెనుగంచిప్రోలు నుంచి 5, అనిగండ్లపాడు, ముండ్లపాడు, సుబ్బాయిగూడెం గ్రామాల నుంచి ఒక్కొక్కటి చొప్పున మొత్తం 8 పల్లకీల్లో మొత్తం 11 విగ్రహాలను మోసుకుంటూ పెనుగంచిప్రోలు రంగుల మండపం వద్దకు చేర్చటం వందల సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తోంది. మొదటి పల్లకీ శ్రీతిరుపతమ్మ అమ్మవారు(పెనుగంచిప్రోలు రజకులు)రెండవ పల్లకీ శ్రీగోపయ్య స్వామివారు(సుబ్బాయిగూడెం రజకులు) మూడవ పల్లకీ ఉన్న ఊరు అంకమ్మ అమ్మవారు, నాల్గవ పల్లకీ వినుకొండ అంకమ్మ అమ్మవారు(పెనుగంచిప్రోలు రజకులు), ఐదవ పల్లకీ శ్రీతిరుపతమ్మ, గోపయ్య స్వామి ఉత్సవమూర్తులు(ముండ్లపాడు రజకులు)ఆరవ పల్లకీ శ్రీచంద్రమ్మ అమ్మవారు, మల్లయ్య స్వామి(అనిగండ్లపాడు రజకులు), ఏడవ పల్లకీ మద్దిరావమ్మ అమ్మవారు (పెనుగంచిప్రోలు రజకులు), ఎనిమిదవ పల్లకీ శ్రీపెద్దమ్మ అమ్మవారు, గుర్రపు వాహనం(పెనుగంచిప్రోలు రజకులు) పల్లకీల్లో జగ్గయ్యపేటలో ఫిబ్రవరి18 న బయలుదేరి చిల్లకల్లు, భీమవరం, లింగగూడెం మీదుగా ఫిబ్రవరి 19 రాత్రికి పెనుగంచిప్రోలు రంగుల మండపం చేరతాయి. ఫిబ్రవరి 20 న తెల్లవారు జామున ఆలయానికి విగ్రహాలు చేరుకుంటాయి. పల్లకీలను రజకులు ఒక్కొక్క దానికి దాదాపు రూ.10 నుంచి రూ.20 వేల వరకు ఖర్చు చేసి అందంగా అలంకరిస్తున్నారు. పల్లకీలు మొత్తం ఫిబ్రవరి 17 రాత్రి కల్లా జగ్గయ్యపేటకు చేరుతాయని రజకులు చెబుతున్నారు. మొత్తం మీద అమ్మవారు తమకు ఈ అదృష్టం కలిగించినందుకు ఎంతో సంతోషంగా ఉందని వారంటున్నారు.

ముప్పాళ్లలో రూ.37.87కోట్లతో అభివృద్ధి పనులు

నేడు ప్రారంభించనున్న ఎంపీ, ఎమ్మెల్యే

చందర్లపాడు(నందిగామ టౌన్): మండలంలోని ముప్పాళ్ల గ్రామంలో శుక్రవారం పలు అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ తెలిపారు. రూ.34.50 కోట్లతో నిర్మించిన వైఎస్సార్ ఎత్తిపోతల పథకం, రూ.87.20 లక్షలతో నిర్మించిన రెండు సచివాలయాలు, రూ. 43.60 లక్షలతో చేపట్టిన రెండు రైతు భరోసా కేంద్రాలు, రూ.1.86కోట్లతో ఏర్పాటు చేసిన 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్, ఎంపీ కేశినేని నాని నిధులు రూ. 20లక్షలతో నిర్మించిన శ్మశానవాటిక ప్రహరీని ప్రారంభించనున్నట్లు వివరించారు. విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్, నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు ఈ అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని ఆయన వివరించారు. అందరూ హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ కోరారు.

మార్కెట్ కమిటీ పాలకవర్గం గడువు పెంపు

జగ్గయ్యపేట అర్బన్: జగ్గయ్యపేట వ్యవసాయ మార్కెట్‌యార్డు చైర్మన్‌తోపాటు పాలకవర్గ సభ్యుల పదవీకాలం గడువును మరో ఏడాదిపాటు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్ నుంచి ఉత్తర్వులు అందినట్లు పేట మార్కెట్ యార్డు కార్యదర్శి ఎన్ వీ.నరసింహారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్కెట్ యార్డు చైర్మన్‌గా మానేపల్లి నాగబ్రహ్మం, వైస్‌చైర్మన్‌గా గూడపాటి శేషగిరిరావు, డైరెక్టర్లుగా లాహోరి బాలమ్మ, గడ్డిపర్తి చిన్ని, మైల సీతమ్మ, వడ్డెంపూడి ధనలక్ష్మి, పింగళి వెంకటరమణ, కనకబోయిన పాండురంగారావు, కామిశెట్టి అమరనాథ్, వేముల అలివేలు మంగ, తమ్మిశెట్టి సోమయ్య, నూతలపాటి రాంబాబు, పోతనబోయిన నాగమణి, గౌలి రామేశ్వరి మరో ఏడాదిపాటు ఆయా పదవుల్లో కొనసాగనున్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న ఏఎంవీఐ సత్య, టోల్‌ప్లాజా అధికారులు, వాహనదారులు

కంచికచర్ల : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రయాణం సురక్షితంగా సాగి వారి జీవితాలకు భరోసా ఉంటుందని నందిగామ అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ సత్య పేర్కొన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మండలంలోని కీసర టోల్‌ప్లాజా వద్ద వాహనదారులు, స్కూల్, కళాశాలల బస్సు డ్రైవర్లకు గురువారం అవగాహన కల్పించారు. ట్రాఫిక్ రూల్స్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఏఎంవీఐ సత్య మాట్లాడుతూ సురక్షిత ప్రయాణమే లక్ష్యంగా ముందుకు సాగాలని వాహనచోదకులకు సూచించారు. అనంతరం కీసర సెంటర్ నుంచి టోల్‌ప్లాజా వరకు ర్యాలీ నిర్వహించారు. టోల్‌ప్లాజా సీఓఎం రాజారావు, డీజీఎం(సేఫ్టీ) అవినాష్ గౌడ్, టోల్‌ప్లాజా మేనేజర్ జయప్రకాష్, సేఫ్టీ అధికారి శ్రీనివాస్, సెక్యూరిటీ మేనేజర్ ఉమామహేశ్వరరావు, వాహనదారులు పాల్గొన్నారు.

నందిగామలో..

నందిగామ: రవాణాశాఖ ఆధ్వర్యంలో గురువారం జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు నిర్వహించారు. నందిగామ ఆర్డీవో పద్మావతి ఆధ్వర్యంలో వాహనదారులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఎంవీఐ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

భక్తులకు బియ్యం పంపిణీ

నందిగామ: రథసప్తమి పర్వదినం నేపథ్యంలో పట్టణంలోని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు గురువారం కొత్తబియ్యంతోపాటు ఆవు పిడకలను పంపిణీ చేశారు. రథసప్తమి పర్వదినం సందర్భంగా భక్తులు శుక్రవారం సూర్య భగవానుడికి పాలపొంగళ్ళు పొంగించేందుకు ప్రత్యేకంగా పట్టించిన కొత్తబియ్యంతోపాటు ఆవు పిడకలను పంపిణీ చేసినట్లు వాసవి క్లబ్ ప్రతినిధి ఆంజనేయులు తెలిపారు.



గౌ॥ శ్రీ వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి గారు
ముఖ్యమంత్రివర్యులు



గౌ॥ శ్రీ సయ్యద్ అబ్దుల్ నజీర్ గారు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్



గౌ॥ శ్రీ కేశినేని శ్రీనివాస్ (నాని) గారు
పార్లమెంటు సభ్యులు, విజయవాడ







మేరా భారత్ మహాన్

మువ్వన్నెల జెండా పండుగ నేడు మన జగ్గయ్యపేటలో...

ఆహ్వానం

ఉమ్మడి కృష్ణాజిల్లా వాసి శ్రీ పింగళి వెంకయ్య గారు రూపొందించిన మన జాతీయ జెండాను
ఆంధ్రరాష్ట్ర గవర్నర్ మాన్యశ్రీ గౌ॥ శ్రీ॥ సయ్యద్ అబ్దుల్ నజీర్ గారి చేతుల మీదుగా
చారిత్రాత్మకంగా రాష్ట్రంలోనే మొదటిసారిగా

150 అడుగుల అతిపెద్ద జాతీయ జెండా ఆవిష్కరణ మహోత్సవం

నేడు మన జగ్గయ్యపేటలో జరుగుచున్నది

వేదిక:
ఎన్.టి.ఆర్. జిల్లా,
జగ్గయ్యపేట మున్సిపల్ పరిధిలోని
31వ వార్డు, విష్ణుప్రియనగర్ నందు

సమయం:
16-02-2024 శుక్రవారం
ఉ. 10.00 గంటలకు

గతంలో ఎన్నడూ లేనివిధంగా 2000 కోట్లతో జగ్గయ్య పేట నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి

* జగ్గయ్యపేట ఊర చెరువును సుమారు 3 కోట్లతో సుందరీకరణ వాకింగ్ ట్రాక్, మినీ పార్క్, ఓపెన్ జిమ్
* నియోజకవర్గంలోని పిల్లలు పెద్దలు ఆహ్లాదకర వాతావరణంలో హరితవనం గా తీర్చిదిద్దుతున్న ఊర చెరువు
* 15 కోట్లతో జగ్గయ్యపేట నియోజకవర్గంలోని ప్రముఖ దేవాలయాల అభివృద్ధి పనులు
* జగ్గయ్యపేట పట్టణంలో పేద మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటులో రూ 3 కోట్ల 50 లక్షలు మరియు వేదాద్రి గ్రామంలో 2 కోట్లరూపాయల నిధులతో తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపాల నిర్మాణం
* 50 లక్షల వ్యయంతో ముస్లిం మైనార్టీలకు కమ్యూనిటీ హాలు నిర్మాణం జరుగుచున్నది
* జగ్గయ్యపేట నియోజకవర్గంలో జగనన్న ఫేస్ 1 ఫేస్ 2 లో నిరుపేదలకు, మధ్యతరగతి వారికి సుమారు 10 వేల మందికి నూతన ఇళ్ల స్థలాలు, గృహాలు నిర్మాణం
* సుమారు 14కోట్లతో జగ్గయ్యపేట చిల్లకల్లు 4వే రోడ్డు నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు
* సుమారు 4 కోట్లతో జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి, పూర్తిస్థాయిలో డాక్టర్లు అందుబాటులో
* జగ్గయ్యపేట ప్రభుత్వ వైద్యశాలలో ఆక్సిజన్ ప్లాంట్ మరియు కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ కేంద్రం ఏర్పాటు
* జగ్గయ్యపేటలో 2 వై.యస్.ఆర్. అర్బన్ హెల్త్ సెంటర్ల ఏర్పాటు
* 14 కోట్లతో జగ్గయ్యపేటలో సిమెంట్ రోడ్ల నిర్మాణం, సైడ్ కాలువల అభివృద్ధి, మినీ పార్కులు. వాటర్ ఫౌంటెన్లు ఏర్పాటు
* పెనుగంచిప్రోలు మండల కేంద్రంలో ఆహ్లాదకరమైన పార్కు ఏర్పాటు
* వత్సవాయి పెనుగంచిప్రోలు జగ్గయ్యపేట మండలాల్లో సుమారు 100 కోట్లతో ఇంటింటికి పంపు కలెక్షన్ పనులకు శ్రీకారం
* 1 కోటి రూపాయితో APSRTC హైవే బస్టాండ్ నిర్మాణం జరుగుచున్నది
* వత్సవాయి మండల కేంద్రలో షుమారు 650 ఇళ్ళతో 3 జగనన్న కాలనీల నిర్మాణం
* 15 కోట్లతో జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఉన్న సహకార సంఘాలకు నూతన భవనాలు, ఆధునీకరణ పనులు, నూతన గోడౌన్స్ నిర్మాణం
* వత్సవాయి మండలంలో భీమవరం-లింగగూడెం, దేచుపాలెం-గండ్రాయి పోలంపల్లి-చిన్నమండవ తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల వరకు నూతన రహదారుల అభివృద్ధి
* సుమారు 2000 కోట్లతో జగ్గయ్యపేట నియోజకవర్గ సంక్షేమ, సమగ్ర అభివృద్ధి జగ్గయ్య పేట చరిత్రలో చారిత్రాత్మక అభివృద్ధి

భరతమాత ముద్దుబిడ్డలమైన
మన భారతదేశ ప్రజలందరికీ
స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకోసం అసువులు బాసిన
ఎందరో స్వాతంత్ర్య సమర యోధుల
త్యాగాలను స్మరించుకుంటూ..
నేడు జగ్గయ్యపేట లో అతిపెద్ద 150 అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణ జరుగును

కావున జగ్గయ్యపేట నియోజకవర్గ
మరియు ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రజలందరూ
ఈ మహత్తరమైనకార్యక్రమంలో పాల్గొని
జయప్రదం చేయగలరని
ఆహ్వానిస్తున్నాము..





మీ... సామినేని ఉదయభాను

జగ్గయ్యపేట శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్